# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

శుక్రవారం 19, డిసెంబర్ 2025


## అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు




**కెరమెరి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

పత్తి చేనులోకి ఆర్టీసీ బస్సు దూసుకెళ్లిన సంఘటన కొమురం భీం జిల్లా కెరమెరి మండలం పరిధిలోని పరందోలి గ్రామ శివారులో గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పరందోళి నుండి అదిలాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. అకస్మాత్తుగా బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో బస్సు అదుపుతప్పి పక్కనే ఉన్న పత్తి చేనులోకి దూసుకెళ్లింది. కాగా ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 40 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు. బ్రేకులు పనిచేయకపోవడంతో డ్రైవర్ చాకచక్యంగా ఎలాంటి ప్రాణనష్టం లేకుండా అతి కష్టం మీద రోడ్డు పక్కనే ఉన్న పత్తి పొలంలోకి మళ్ళించాడు. ఈ క్రమంలోనే పొలంలో ఉన్న ఓ మహిళకు గాయాలు కాగా పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి గాయపడిన వారిని వెంటనే స్థానికులు పోలీసుల సాయంతో అదిలాబాద్ లోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ అప్రమత్తతతో ప్రాణ నష్టం వాటిల్ల లేదని ప్రయాణికులు స్థానికులు ఆయనపై ప్రశంసలు కురిపించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు ఆర్టీసీ అధికారులు దర్యాప్తును ప్రారంభించారు.

## పుష్కర ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలి

★ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**నస్పూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

2027లో గోదావరి, 2028లో కృష్ణా పుష్కరాలను పురస్కరించుకొని నది తీర ప్రాంతాలలో భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమర్థవంతంగా ఏర్పాట్లు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పుష్కరాల నిర్వహణపై రాష్ట్ర దేవాదాయ శాఖ, ఎర్నెస్ట్ అండ్ యంగ్ సంస్థ ప్రతినిధులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ అధికారి నవీన్ కుమార్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పుష్కరాల నిర్వహణపై రాష్ట్ర అధికారులు పలు సూచనలు చేశారని, ఏర్పాట్లు, సమన్వయ చర్యలపై సమీక్షించారని తెలిపారు. గోదావరి పుష్కరాలు-2027, కృష్ణా పుష్కరాలు-2028లను సురక్షితంగా, సవ్యంగా, భక్తులకు అనుకూలంగా నిర్వహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో పుష్కరాల ప్రణాళిక, సమన్వయం, అమలు బాధ్యతలను ఎర్నెస్ట్ అండ్ యంగ్ సంస్థకు అప్పగించినట్లు తెలిపారు. దేవాదాయ



శాఖకు అవసరమైన సమగ్ర వివరాలను అందిస్తామని, పుష్కర ఘాట్లపై క్షేత్ర స్థాయి పరిశీలనలు ఇప్పటికే

మిగతా 2లో..

## రాజీమార్గంలో వివాదాల పరిష్కారం

✧ లోక్ అదాలత్ ద్వారా సామరస్యంతో సమస్యల ముగింపు

✧ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

**మంచిర్యాల, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

ఈ నెల 21వ తేదీ ఆదివారం నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ,లోక్ అదాలత్ ద్వారా వివాదాలు శాంతియుతంగా, రాజీ మార్గంలో పరిష్కారమవుతాయన్నారు. రాజీకి అనువైన క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన, కుటుంబపరమైన మరియు వైవాహిక కేసులు, బ్యాంకు బకాయిల వసూలు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా చర్చించుకుని రాజీకి రావచ్చు. రాజీయే రాజమార్గం చిన్న చిన్న తగాదాల కారణంగా కోర్టు చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేయవద్దు. జుడీషియల్ శాఖ అందించిన ఈ అవకాశం ద్వారా ఇరుపక్షాలు శాంతియుత పరిష్కారం పొందాలి" అని కమిషనర్ సూచించారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే మిగతా 2లో..



## ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి

✦ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, చెన్నూర్ మాజీ ఎంఎల్ఏ బాల్క సుమన్

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డ్ సభ్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ,గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, చెన్నూర్ మాజీ ఎంఎల్ఏ బాల్క సుమన్ సూచించారు. గురువారం క్యాతన్‌పల్లిలోని ఆయన నివాసంలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మిగతా 2లో..



## ఎన్నికల విధుల్లో మృతిచెందిన ఉద్యోగులకు ప్రగాఢ సంతాపం

✪ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:**

ఎన్నికల విధి నిర్వహణలో మృతిచెందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే గురువారం తెలిపారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఎక్స్ గ్రేషియా చెల్లించుట కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేంద్రప్రసాద్, జిల్లాలోని ఆసిఫాబాద్ మిషన్ భగీరథ ఎఈ కట్ట రాజు ఎన్నికల విధి నిర్వహణలో మృతి చెందారని తెలిపారు. రాష్ట్రంలో 11497 సర్పంచ్, 85955 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరుగగా 1205 సర్పంచ్ స్థానాలు, 25848 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవం అయ్యాయని, 3 దశలలో జరిగిన ఎన్నికలలో 85.30 శాతంతో 1,35,23,137 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీ 2వ సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో అధికారుల పాత్ర అభినందనీయమని తెలిపారు. మండల పరిషత్ మిగతా 2లో..



# ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

బీఆర్ఎస్ పార్టీ బలపరిచగా నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి, కెసిఆర్ చిత్ర పటన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయానికి కృషిచేసిన నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో పార్టీ కేటాయించిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఎన్నికల్లో ఓడిన, గెలిచినా, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను, నాయకులను కాపాడుకుంటామని తెలిపారు. తెలంగాణ ఉద్యమం లో తెలంగాణ ప్రజానికాన్ని గులాబీ సైనికులు ముందుండి నడిపించారని అన్నారు. కేసిఆర్ అధ్యక్షతన మనం మలిదశ ఉద్యమంలో పోరాటం చేసిన స్ఫూర్తితో రాజకీయం కొనసాగుతూ ఉండాలని కోరారు.

# పుష్కర ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించామని తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో చర్యలు చేపట్టడం జరిగిందని, పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ను జిల్లా నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 11 ప్రాంతాల్లో పుష్కర ఘాట్లు ఉన్నాయని, భక్తుల సందర్శన సంఖ్య ఆధారంగా ఈ ఘాట్లను 3 టియర్స్ గా విభజించడం జరిగిందని తెలిపారు. ఆయా ఘాట్ల అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనను పుణ్యక్షేత్రాల అభివృద్ధి, ఆలయాల పునరుద్ధరణ, స్నానఘాట్ల అభివృద్ధి, రహదారులు, త్రాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, ఆరోగ్యం, భద్రత వంటి అంశాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో మృతిచెందిన ఉద్యోగులకు ప్రగాఢ సంతాపం

(మొదటిపేజీ తరువాయి)

అభివృద్ధి అధికారులు, ఇతర జిల్లా అధికారుల నుండి నేరుగా నివేదికలు పొందేందుకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని, జిల్లా స్థాయిలో ఎన్నికల పరిశీలన కొరకు పరిశీలకులను నియమించి పటిష్టంగా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. శాంతి, భద్రత, సౌహార్ద వాతావరణాన్ని కాపాడేందుకు బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 ప్రకారం నిషేధాజ్ఞలను విధించడం జరిగిందన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి ప్రత్యక్ష పర్యవేక్షణ ద్వారా అనుకోని ఘటనలు సంభవించిన వెంటనే తక్షణమే పరిష్కరించడం జరిగిందని, మద్యం దుకాణాల మూసివేత, పోలింగ్ కేంద్రాల లోపల, బయట చోటు చేసుకున్న అనుకోని ఘటనలు, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై జోనల్ అధికారుల నుండి ప్రత్యక్ష సమాచారాన్ని సేకరించి, వాటిని వెంటనే గమనించి ఆలస్యం లేకుండా పరిష్కరించడం జరిగిందని తెలిపారు.

# నస్పూర్ పులి ఫోటో ఫేక్, అటవీ శాఖ నిర్ధారణ

## - ఏఐతో ఫోటో సృష్టించిన నిందితుడిపై కేసు నమోదు

**నస్పూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



నస్పూర్ మండలంలోని సిసిసి టౌన్‌షిప్‌లో బుధవారం రాత్రి పులి సంచరిస్తోందంటూ సోషల్ మీడియాలో జరిగిన ప్రచారం పూర్తిగా అవాస్తవమని జిల్లా అటవీ అధికారి (డిఎఫ్ఓ) శివ్ ఆశిష్ సింగ్ స్పష్టం చేశారు. ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాంకేతికతతో ఒక వ్యక్తి పులి ఫోటోను సృష్టించి తప్పుడు ప్రచారం చేశారని ఆయన తెలిపారు. పులి వార్తలతో ప్రజలు ఆందోళన చెందడంతో డిఎఫ్ఓ శివ్ ఆశిష్ సింగ్, రేంజ్ ఆఫీసర్ రత్నాకర్ ఆధ్వర్యంలో పది బృందాలు రంగంలోకి దిగాయి. డ్రోన్ కెమెరాల సహాయంతో ఆ ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించగా, ఎక్కడా పులి జాడ గానీ, పాదముద్రలు గానీ లభించలేదు. దీంతో అది తప్పుడు ఫోటో అని అధికారులు ధ్రువీకరించారు. సాంకేతిక పరిజ్ఞానంతో తప్పుడు ఫోటో సృష్టించిన వ్యక్తిని గుర్తించిన అధికారులు, అతడిని సంఘటనా స్థలానికి తీసుకువచ్చి అది ఫేక్ అని ఒప్పించారు. ప్రజలను భయాందోళనకు గురిచేసిన సదరు వ్యక్తిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వదంతులు నమ్మవద్దని, ఏదైనా సమాచారం ఉంటే 9440313191, 9441533220 నెంబర్లకు తెలపాలని అధికారులు కోరారు.

# రాజీమార్గంలో వివాదాల పరిష్కారం

(మొదటిపేజీ తరువాయి)

కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బందికి సరైన మార్గదర్శకాలు ఇచ్చి, రాజీ పడదగిన కేసులను గుర్తించాలి. ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీ సాధించే ప్రయత్నాలు చేయాలని కమిషనర్ సూచించారు. తమ కేసుల్లో రాజీ కావాలని కోరుకునే వ్యక్తులు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ ద్వారా వివాదాలు త్వరితగతిన పరిష్కారమై బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు. లోక్ అదాలత్ గురించి ప్రజలకు సూచనలు, ఇరుపక్షాల సమ్మతితో మాత్రమే రాజీ సాధ్యం. లోక్ అదాలత్‌లో జరిగిన రాజీ చట్టపరంగా తుది తీర్పుగా పరిగణించబడుతుంది. ప్రతి కేసులో న్యాయమూర్తులు, న్యాయవాదులు, సోషల్ వర్కర్స్ సమన్వయంతో పరిష్కారం జరుగుతుంది. ప్రజలు, పోలీస్‌లు, న్యాయస్థానాలు కలిసికట్టుగా పని చేస్తే, చిన్న వివాదాలు కూడా పెద్ద సమస్యలుగా మారకుండా ముందే పరిష్కరించవచ్చు అని సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు.

# అభయాంజనేయస్వామి ఆలయంలో అయ్యప్ప మహా పడిపూజ

## శోభాయాత్రగా చిత్రపటాల ఊరేగింపు - భక్తిపారవశ్యంలో ఏఎస్ఆర్ఆర్ నగర్

**నస్పూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న గురుస్వాములు, భక్తులు, సేవా సమితి సభ్యులు

నస్పూర్ మండలంలోని అల్లూరి సీతారామరాజు నగర్‌లో గల అభయాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం అర్ధరాత్రి వరకు అయ్యప్పస్వామి మహా పడిపూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఏఎస్ఆర్ఆర్ నగర్ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు బోయిని కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు సంగనబట్ల నరహరిశర్మ గురుస్వామి పూజాదికాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముందు అయ్యప్ప, గణపతి, కుమారస్వామి చిత్రపటాలను కాలనీలో భక్తులు, స్వాములు శోభాయాత్రగా పూజా మందిరం వరకు తీసుకువచ్చారు. పడిపూజలో భాగంగా 18 కలశాలతో, 18 రకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. భక్తుల కాలు భజన, అఖండ భజనలతో ఆ ప్రాంతమంతా అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ ధర్ని మధుకర్, అచల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సమితి శ్రీరాంపూర్ అధ్యక్షుడు బొడ్డు లచ్చన్న, రాష్ట్ర మీడియా ఇంచార్జి భాస్కర్ల రాజేశం, ఉపాధ్యక్షుడు రఘుపతిరావు, అయ్యప్ప సేవా సమితి సభ్యులు కొత్తగట్టు శ్రీనివాసచారి, ముల్కల రవికృష్ణ, అప్పయ్య, నగేష్, అరుణ్ కుమార్, సంపత్, ప్రసాదాచారి, ఆలయ కార్యదర్శి ముత్తె రాజయ్య, లక్ష్మణరావు, కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తిర్యాని మండలంలో దొంగ ఓట్ల ఆరోపణలు

## - బీఆర్ఎస్ నాయకుల విమర్శలు

**తిర్యాని, డిసెంబర్ 18, ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

తిర్యాని మండలంలోని దొంగ ఓట్లు వేయించుకొని అధికార పార్టీ పీఠాలను దక్కించుకోవాలని ప్రయత్నించినట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమండ్ల జగదీష్, తిర్యాని గ్రామపంచాయితి సర్పంచ్ స్థానానికి పోటీచేసిన అభ్యర్థి మాడావి శివప్రసాద్ లు ఆరోపించారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గంభీరావుపేట గ్రామానికి చెందిన కంపెల శ్రీనివాస్ అనే వ్యక్తి తిర్యాణి గ్రామపంచాయతీలో 8వ వార్డులో క్రమ సంఖ్య1323 ద్వారా ఓటేసి మళ్లీ గంభీరావుపేట్ లోని వార్డ్ నెంబర్ 3లో క్రమ సంఖ్య 354 ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారని అతని భార్య అయిన లావణ్య తిర్యాని గ్రామపంచాయతీలో వార్డ్ నెంబర్ 8లో క్రమ సంఖ్య1324 ద్వారా ఓటు హక్కు వినియోగించుకొని మళ్లీ గంభీరావుపేటలో వార్డు నెంబర్ 3 లో క్రమ సంఖ్య 355 ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారని వారు ఆరోపించారు. ఇలా ఒకే మండలంలో రెండు గ్రామ పంచాయతీలో ఓటు వేయడాన్ని వారు తీవ్రంగా తప్పు పట్టారు. దీనిపై ఆర్డిఓ, ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. రేపు హైకోర్టులో దీనిపై కేసు వేస్తామని తెలిపారు. అక్కడక్కడ చనిపోయిన వారి పేరు మీద కూడా అధికార పార్టీ వాళ్లు ఓటు హక్కు వినియోగించుకున్నారని ఆరోపించారు. అనంతరం గెలిచిన 12 గ్రామపంచాయతీ సర్పంచులకు నాయకులకు, వార్డు సభ్యులకు సన్మానం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచి గెలుపొందిన 12 మంది గ్రామ సర్పంచ్ లను ,వార్డు సభ్యులను వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జాయింట్ కలెక్టర్ తనిఖీలు

**పెంచికల్ పేట్, డిసెంబర్ 18, ప్రభాతవార్త :**



అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న జాయింట్ కలెక్టర్ డేవిడ్

పెంచికల్ పేట్ మండలంలోని ఎల్కపల్లి, గోంట్లపేట్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జాయింట్ కలెక్టర్ డేవిడ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న ధాన్యం తూకం, ట్యాబ్ లో నమోదు విధానం, ధాన్యం తరలింపు, మిల్లుల్లో అన్లోడింగ్ ప్రక్రియ తదితర అంశాలను అయన పరిశీలించారు. సన్న దొడ్డు రకం వరి ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్లు, హస్క్ రిమూవర్లు, తేమ మీటర్లు, గన్నీ సంచులు, టార్పాలిన్లు, అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ఈ సదుపాయాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తిరుపతి, ఏపీఎం అశోక్, అధికారులు రైతులు పాల్గొన్నారు.



## గాంధారి మైసమ్మ ఆలయం సమీపంలో రోడ్డు ప్రమాదం

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

గాంధారి మైసమ్మ ఆలయం సమీపంలో గురువారం సాయంత్రం ట్రాక్టర్, కారు డీ కొన్న ఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. పట్టణం ఎస్ఐ సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలియజేశారు. ముందు ట్రాక్టర్ వెనకాల కారు మందమర్రి వైపు వెళుతుండగా ట్రాక్టర్ సడన్‌గా బ్రేక్ వేయడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో గాయపడిన ఇద్దరిని 108 వాహనంలో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



జిల్లా కలెక్టర్‌ను సన్మానిస్తున్న పంచాయతీ రాజ్ శాఖ అధికారులు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌కు అధికారుల ఘన సత్కారం

**నస్పూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అత్యంత పారదర్శకంగా, విజయవంతంగా ముగించినందుకు గాను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను పంచాయతీ రాజ్ శాఖ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ సారధ్యంలో ఎన్నికల ప్రక్రియ అంతా సజావుగా సాగిందని, ఎక్కడా ఎలాంటి ఒడిదుడుకులు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నారని అధికారులు కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) డి. వెంకటేశ్వరరావు, డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్, జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు ఎం. మోహన్, ఆర్. మహేందర్, పి. శ్రీనివాస్, ఎన్. రాజేశ్వర్, బి. గంగ మోహన్, ఎంపీఓలు శ్రీపతి బాపన్న, అజ్మత్, బి. శ్రీనివాస్, వి. శ్రీనివాస్, ఎన్. శ్రీనివాస్, ఎం. సత్యనారాయణ, అనిల్ కుమార్, సతీష్ కుమార్, అక్తర్, ప్రసాద్, జలంధర్ తదితరులు పాల్గొని కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.



సర్పంచ్ పరిచ సాయన్న



ఉపసర్పంచ్ కొంగర్ల శారద

## బజార్‌హత్నూర్ సర్పంచ్‌గా పరిచ సాయన్న

**బజార్‌హత్నూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మూడవ విడత ఎన్నికలలో భాగంగా మేజర్ గ్రామపంచాయతీ అయినా బజార్‌హత్నూర్‌కు ముచ్చటగా మూడవసారి పరిచ సాయన్న ఎన్నికయ్యారు. తన ప్రత్యర్థిపై 193 ఓట్లపై గెలుపొందారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఒకసారి తన భార్యను, రెండుసార్లు నన్ను గెలిపించినందుకు గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించినందుకు కష్ట సుఖాలలో అందరికీ అందుబాటులో ఉంటానని మీకు ఎటువంటి సమస్యలు ఉన్న నా వద్దకు తీసుకురావాలని తెలిపారు. ఉపసర్పంచ్‌గా కొంగర్ల శారదను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# చిన్నారుల చిరునవ్వుల వెల్ బేబీ షో

★ మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉంటేనే మెరుగైన భవిష్యత్తు ★ చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి ★ శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్

**నస్పూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

చిన్నారులు చిన్నప్పటి నుండే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని, ముఖ్యంగా మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి ఆటలు, వ్యాయామం మరియు చదువుపై దృష్టి సారిస్తేనే మెరుగైన భవిష్యత్తు ఉంటుందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం డిప్యూటీ సీఎంఓ డాక్టర్ పి. రమేష్ బాబు ఆధ్వర్యంలో నస్పూర్ డిస్పెన్సరీలో వెల్ బేబీ షో కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు మునిగంటి ఉమరాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చిన్నారుల ఆరోగ్య స్థితిగతులను పరిశీలించి, వారికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, చిన్నారుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, శిశు సంరక్షణ పద్ధతులపై తల్లిదండ్రులకు మార్గదర్శనం చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి చిన్నారి భవిష్యత్తు ఎంతో విలువైనదని, చిన్నప్పటి నుండే ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించుకోవాలని సూచించారు. పిల్లలకు వేయించాల్సిన టీకాలు, పౌష్టికాహారం మరియు క్రమబద్ధమైన వైద్య పరీక్షల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా బహుమతులు అందజేస్తామని ఆయన ప్రకటించారు.

### పౌష్టికాహారం, పరిశుభ్రతతోనే దృఢమైన ఎదుగుదల..

సేవా అధ్యక్షురాలు మునిగంటి ఉమరాణి మాట్లాడుతూ, చిన్ననాటి ఆరోగ్యం బాగుంటేనే భవిష్యత్తులో పిల్లలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పొందుతారని వివరించారు. తల్లులు పిల్లల పోషణ, పరిశుభ్రత విషయంలో కనీస అవగాహన కలిగి ఉండాలని, ఇటువంటి కార్యక్రమాలు తల్లిదండ్రుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని ఆమె హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, సీనియర్ పీవో ఎస్. సురేందర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. మురళీధర్ రావు, డాక్టర్ మనీషా, పిట్ కార్యదర్శి విజయలక్ష్మి, వివిధ విభాగాల వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.



వెల్ బేబీ షోలో చిన్నారులు, వారి తల్లిదండ్రులతో కలిసి జీఎం మునిగంటి శ్రీనివాస్ దంపతులు





# నూతన పంచాయతీ ప్రతినిధులకు సన్మానం

**నేరడిగొండ, డిసెంబర్ 18, ప్రభాతవార్త:**

మూడవ విడత పంచాయతీ ఎన్నికల్లో గెలుపొంది పంచాయతీ ప్రతినిధులకు బోథ్ ఎమ్మెల్యే అనీల్ జాదవ్ గురువారం సన్మానించారు. తేజపూర్ సర్పంచ్ సింగరి వసుంధర నవీన్, బుద్దికొండ సర్పంచ్ ఏలేటి మహేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ సబ్లే రతన్ సింగ్, బుగ్గరం సర్పంచ్ రాథోడ్ కృష్ణనాయక్, ఉపసర్పంచ్ జల్పత్ జాదవ్, ఇస్పూర్ సర్పంచ్ జాదవ్ లలిత రమేష్, బొరేగావ్ సర్పంచ్ రాథోడ్ వినేశ్, కొరటికల్(బి) సర్పంచ్ పులి ఆడేళ్ళుబాయి, ఉపసర్పంచ్ సబ్లే గోవింద్, పీచర సర్పంచ్ బైరి గంగవ్వరాజన్న, ఉపసర్పంచ్ ఆడేం రాజేందర్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.











## 34 లాభాల వాటా చెల్లింపుకు

# సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ జారీ

**మంచిర్యాల, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

2024-25 సంవత్సరానికి సింగరేణి సంస్థకు వచ్చిన లాభాల వాటాలో 34 వాటాను సింగరేణి విశ్రాంత ఉద్యోగుల వారి వారి బ్యాంకు ఖాతాలలో తేదీ 18 తారీకు గురువారం చెల్లించుటకు సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసిందనే విషయాన్ని పదవి విరామ పొందిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం విశ్రాంత ఉద్యోగులకు తెలియజేశారు. ఈ యొక్క లాభాల వాటా విశ్రాంత ఉద్యోగులకు వెంటనే చెల్లించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేసిన నిరసన, ఆందోళన కార్యక్రమాల వల్లనే 34 లాభాల వాటా చెల్లిస్తున్నారనే విషయాన్ని సింగరేణి విశ్రాంత ఉద్యోగులు గమనించాలని కోరారు. అదే విధంగా తేదీ 23 వ తారీకు పిఎల్ఆర్‌యెస్ బోనస్ దీపావళి బోనస్‌ను కూడా చెల్లించడానికి సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసిందనే విషయన్ని సింగరేణి విశ్రాంత ఉద్యోగులు గమనించగలరని కోరారు.సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు లాభాల వాటా దీపావళి బోనస్ వెంటనే చెల్లించాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగులు చేసిన ఆందోళన, నిరసన కార్యక్రమాలకు స్పందించిన సింగరేణి యాజమాన్యం తేదీ 18న లాభాల వాటా, 23న పిఎల్ఆర్‌యెస్ బోనస్ , దీపావళి బోనస్‌ను కూడా చెల్లించడానికి సర్క్యులర్ జారీ చేసిన సింగరేణి యాజమాన్యనికి గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమావేశం సింగరేణి యాజమాన్యానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. సింగరేణి ఉద్యోగుల ఐక్యత వర్ధిలాలి అని నినాదాలు చేశారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షులు రాళ్ల బండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, నాయకులు భీమ్ సేన్, అంజన్న, భిక్షపతి, బూర్ల జ్ఞాని, రాజేశం తదితరులు పాల్గొన్నారు.




సింగరేణి రిటైర్మెంట్ ఉద్యోగుల సంఘం సభ్యులు

# రజక వృత్తిదారుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలి

**★ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిరాల రాములు డిమాండ్**

**బెల్లంపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

రజక వృత్తిదారుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిరాల రాములు డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ కేంద్రంలో రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిరాల రాములు హాజరై మాట్లాడుతూ రజక వృత్తిదారుల సమస్యలపై ప్రభుత్వ దృష్టి సారించాలని కోరారు. రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయాలని, వృత్తిదారులకు ఉచిత విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా రజక వృత్తిదారుల సంఘం కోరిన మేరకు అన్ని మున్సిపాలిటీల్లో మోడ్రన్ దోబీగాట్లు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఆ హామీ ప్రకారం జీవోను కూడా విడుదల చేసినట్లు తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో ప్రకటించిన మోడ్రన్ దోబీగాట్ల పథకం కింద అర్బన్ డెవలప్‌మెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ద్వారా 141 మున్సిపాలిటీల్లో రూ.2 కోట్ల వ్యయంతో దోబీగాట్లు నిర్మించేందుకు ప్రభుత్వం జీఓ ఆర్‌టి నెం.94ను విడుదల చేసిందని వివరించారు. జీవో ప్రకారం ప్రభుత్వ స్థలాల్లో దోబీగాట్లు ఏర్పాటు చేయవచ్చని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అలాగే 50 సంవత్సరాలు పైబడిన రజక వృత్తిదారులకు పెన్షన్ అందించాలని, వృత్తిదారులకు మోపెడ్ వాహనాలు మంజూరు చేయాలని సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముష్కె చందర్, తోటపల్లి రమేష్, లావణ్య, శైలజ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రజక వృత్తిదారుల సంఘం నాయకులు

# సింగరేణి దినోత్సవ నిధుల కోతపై ఏఐటీయూసీ ఆగ్రహం

**– గతంలో రూ. 3.30 లక్షలు.. ఇప్పుడు కేవలం రూ. 60 వేలేనా?**

**– యాజమాన్యం ఏకపక్ష నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి: బాజీ సైదా**

**నస్పూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు అత్యంత వైభవంగా జరుపుకునే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ నిధులను యాజమాన్యం భారీగా తగ్గించడాన్ని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ మేరకు శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.కే. బాజీ సైదా, ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోత్కూరు కొమురయ్య గురువారం ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. కార్మికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి, ప్రకృతితో పోరాడి బొగ్గు ఉత్పత్తి చేస్తూ సంస్థను లాభాల బాటలో నడిపిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఏటా సింగరేణి దినోత్సవం సందర్భంగా శ్రీరాంపూర్ డివిజన్‌కు గతంలో రూ. 3,30,000 నిధులు కేటాయించేవారని, ఆ నిధులతో ముగ్గుల పోటీలు, క్రీడలు, వెల్ బేబీ షో వంటి కార్యక్రమాలు నిర్వహించి కార్మిక కుటుంబాల్లో పండుగ వాతావరణం నింపేవారని గుర్తు చేశారు. కానీ, ఈ ఏడాది ఆ నిధులను ఏకంగా 25 శాతానికి తగ్గించి, కేవలం రూ. 60,000 మాత్రమే మంజూరు చేయాలని నిర్ణయించడం విడ్డూరంగా ఉందన్నారు. సంస్థకు సంబంధం లేని ఇతర జిల్లాలకు వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్న యాజమాన్యం, కార్మికుల ఆనందం కోసం నిర్వహించే వేడుకల నిధుల్లో కోత విధించడం సరికాదని వారు ధ్వజమెత్తారు. యాజమాన్యం తీసుకున్న ఈ ఏకపక్ష నిర్ణయం వల్ల కార్మిక కుటుంబాలు ఉత్సవాలకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే యాజమాన్యం స్పందించి, గతంలో ఇచ్చిన నిధుల కంటే అదనపు నిధులు మంజూరు చేయాలని ఏఐటీయూసీ నేతలు డిమాండ్ చేశారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఆనందోత్సవాల మధ్య సింగరేణి దినోత్సవాన్ని జరుపుకునేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## మాన్కాపూర్ సర్పంచ్‌గా చౌహాన్ అనిల్

**బజార్‌హత్నూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని మూడవ విడత ఎన్నికలలో చౌహన్ అనిల్ మన్కాపూర్ సర్పంచ్‌గా గెలుపొందారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నాకు ఓట్లు వేసి గెలిపించిన ఓటరులకు పేరుపేరునా ధన్యవాదాలు అని తెలిపారు. గ్రామాభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఉపసర్పంచ్‌గా రాథోడ్ నితిన్‌ను ఎన్నుకున్నారు.

## కోల్హారి సర్పంచ్‌గా సాయినాథ్

**బజార్‌హత్నూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని మూడవ విడత ఎన్నికలలో భాగంగా కోల్హారి గ్రామ సర్పంచ్‌గా మెండికే సాయినాథ్, ఉపసర్పంచ్ రియాజ్ గెలుపొందారు. ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ నాకు ఓటు వేసి గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో డ్రైనేజీ, రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్యలను పరిష్కారం కొరకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



మెండికే సాయినాథ్ సర్పంచ్



రియాజ్ ఉపసర్పంచ్

## జాతర్ల సర్పంచ్‌గా మేస్త్రం మాధవ్

**బజార్‌హత్నూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని మూడవ విడత ఎన్నికలలో మేస్త్రం మాధవ్ జాతర్ల సర్పంచ్‌గా తన సమీప అభ్యర్థి పైన 151 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నాకు ఓట్లు వేసి గెలిపించిన ఓటరు మహాశయులకు పేరుపేరునా ధన్యవాదాలు అని తెలిపారు. గ్రామాభివృద్ధికి ఎల్లవేళలా సాయి శక్తుల పనిచేయడానికి కట్టుబడి ఉంటానని తెలిపారు. ఉప సర్పంచ్‌గా హర్కు జీవన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

# బిసిలకు తగున్యాయం చేయాలి

**మంచిర్యాల, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి పక్షాన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాని, రెండు లక్షల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం లాగే బీసీల సామాజిక రక్షణ భద్రతకై బీసీ యక్ట్ ఏర్పాటు చేయాని, 50 శాతం సీలింగ్ రిజర్వేషన్ ఎత్తివేయాని, ఈ డబ్ల్యూ ఎస్, రిజర్వేషన్లు రద్దు చేయాని, బీసీ ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు అమలు చేయాని, బీసీల్లో రోస్టర్ విధానాన్ని అమలు చేసి ఎస్సీ, ఎస్టీ లాగే బ్యాక్లాగ్ పోస్టులు బీసీ వర్గాలకు వర్తింపచేయాని, అత్యాచార నిరోధక చట్టాన్ని బీసీలకు సైతం వర్తింపచేయాని, జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను అమలు చేయాని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాని, కాంట్రాక్టు పారిశ్రామిక రంగాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాని, బిపి మండల్ కమిషన్ సిఫార్సు అమలు చేయాని, ఇట్టి మా న్యాయమైన డిమాండ్లను కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య శాఖ పూరి భీమ్సేన్ వేముల అశోక్,చంద్రగిరి చంద్రమోళి, అంకం సతీష్, కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వినతి పత్రం ఇస్తున్న బిసి నాయకులు



పోస్టర్లను విడుదల చేస్తున్న ఐటీడీఏ పి ఓ యువరాజ్ మర్మాట్

## జంగుబాయి ఉత్సవాల పోస్టర్ విడుదల

ఉట్నూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త :

ఈ నెల 30 న ఆదివాసుల ఆరాధ్య దైవం జంగు బాయి ఉత్సవ లు ఉండడంతో గురువారం ఐటీడీఏ కార్యాలయంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్ చేతుల మీదుగా పోస్టర్ లను విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో జంగు బాయి దేవస్థానం కమిటీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న గ్రామస్తులు

## లక్కారం సర్పంచ్ రేణుక దంపతులకు సన్మానం

ఉట్నూర్, డిసెంబర్ 18,ప్రభాతవార్త :

మండలంలోని లక్కారం గ్రామపంచాయతి నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచ్ రేణుక దంపతులకు గ్రామస్తులు గురువారం శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు అజ్మీరా జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.



బండి వాసును శాలువాతో సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## లైన్‌గూడ సర్పంచ్‌గా సుర్పం రామ్ చందర్ గెలుపు

కాగజ్‌నగర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలంలో బుధవారం నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో కాగజ్‌నగర్ మండలం లైన్‌గుడా గ్రామపంచాయతీలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బలపర్చిన అభ్యర్థి సుర్పం రామ్ చందర్ సర్పంచ్‌గా గెలుపొందారు. సర్పంచ్‌గా రాంచందర్ ఘనవిజయం సాధించడంతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాంచందర్ గెలుపుకోసం బీఆర్ఎస్ నాయకుడు బండి వాసు ఎంతో కష్టపడ్డారని, గెలుపుకు ఆయన చేసిన కృషి అభినందనీయమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు గోలెం వెంకటేశం కొనియాడారు. ఈ సందర్భంగా సర్పంచ్‌గా గెలుపొందిన రాంచందర్‌ను, గెలుపుకు కృషిచేసిన బండి వాసును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బండి వాసు, దినకర్ ముకుందా, ఆర్ఎస్పీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైల్వే కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### డీఆర్ఎంకు రైల్వే మజ్దూర్ యూనియన్ వినతి - సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన డీఆర్ఎం డాక్టర్ గోపాల కృష్ణన్

బెల్లంపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

బెల్లంపల్లిలో రైల్వే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ చైర్మన్ ఎస్.నాగరాజు, సెక్రటరీ జీ. సంబాశివునితో కలిసి సికింద్రాబాద్ రైల్వే డివిజనల్ మేనేజర్ డాక్టర్ గోపాలకృష్ణన్‌ను కోరారు. బెల్లంపల్లి రైల్వే స్టేషన్ నిర్వహించిన రైల్వే డిపార్ట్ మెట్ల రక్షణ వారోత్సవాల సమీక్షలో డీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఎంను కలిసిన నాగరాజు సాంబశివుడులు రైల్వే కాలనీలో నెలకొన్న సమస్యలపై డీఆర్ఎం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెల్లంపల్లి రైల్వేకాలనీలో క్రికెట్ గ్రౌండ్‌ను అభివృద్ధి పరచాలని, తగు సౌకర్యాలు కల్పించాలని, బెల్లంపల్లి, మంచిర్యాల రైల్వే కాలనీ లకు మిషన్ భగీరథ నీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని, రైల్వే ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి పరచాలని వారు కోరారు. అంతే కాకుండా బెల్లంపల్లి రైల్వే హాస్పిటల్ లో అంబులెన్స్ ను ఏర్పాటు చేసి డ్రైవర్ ను నియమించాలని వారు కోరారు. బెల్లంపల్లి మంచిర్యాలలో కార్మికులకు సరిపడ కొత్త రైల్వే క్వార్టర్స్‌ను నిర్మించాలని డీఆర్ఎంను వారు కోరారు. ఇందుకు స్పందించిన రైల్వే డివిజనల్ మేనేజర్ గోపాలకృష్ణన్ సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని మజ్దూర్ యూనియన్ నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే మద్దూర్ యూనియన్ బెల్లంపల్లి బ్రాంచి ట్రెజరర్ షోకేష్ మీనా, నాయకులు వివేక్, రమేష్, గోపరాజు, నీరజ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సంఘం నాయకులు



సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

## డాక్టర్ శ్రీనివాస్‌ను కలిసిన నూతన సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు

కాగజ్‌నగర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త :

ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీజేపి పార్టీ బలపరిచిన సిర్పూర్ (టి) గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా గెలుపొందిన ఒడ్డేటి నానయ్య నాగమణి దంపతులు ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో గురువారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా బీజేపి సీనియర్ నాయకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గెలుపొందిన సందర్భంగా మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా డా. కొత్తపల్లి శ్రీనివాస్ సర్పంచ్ ఒడ్డేటి నానయ్య నాగమణి దంపతులు, ఉప సర్పంచ్ దుర్గం ప్రశాంత్, చన్కపూరె లావణ్య(రాజక్క), ఎల్ములే కల్పన, దీపా సర్కార్, భనక్కర్ సాయి, సంతోష్, శివ,సాయిలను అభినందనలు తెలిపారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పాలనపై ప్రజలకు నమ్మకం కలిగేలా ప్రతీ ఒక్కరు పనిచేయాలని అన్నారు.

## విధి లైట్లు ఏర్పాటు చేయించిన వార్డు సభ్యుడు

ఉట్నూర్, డిసెంబర్ 18,ప్రభాత వార్త :

పట్టణంలోని ఉట్నూర్ గ్రామపంచాయతి పరిధిలో ఉన్నామోమిన్ పురా వాడాలో 8వ వార్డు సభ్యుడు సౌకత్ అలీ గురువారం విధి లీట్లు పెట్టిపించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాత్రి సమయంలో ప్రజలకు వాడాలో చీకటి ఉండకుండా ముందు జాగ్రత్తగా లైట్లు పెట్టిపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతి సిబ్బందిలు ఉన్నారు.



మాట్లాడుతున్న వార్డు సభ్యుడు

## జంగుబాయి ఉత్సవాలను సమర్థవంతంగా నిర్వహించాలి

**- ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్**

కెరమెరి డిసెంబర్ 18, ప్రభాతవార్త:

జంగుబాయి ఉత్సవాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. గురువారం ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఛాంబర్ లో జంగుబాయి దేవస్థాన కమిటీ ప్రతినిధులతో కలిసి ఉత్సవ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీన కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలో దీపస్వరూప కార్యక్రమాలతో ప్రారంభమయ్యే ఉత్సవాలలో 30వ తేదీన మహాపూజ ఉంటుందని తెలిపారు. జనవరి 17, 2026 న ముగింపు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన జంగుబాయి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని, ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగుబాయి దేవస్థాన కమిటీ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్

## నేడే బిజెపి సర్పంచ్, ఉపసర్పంచ్‌ల ఆత్మీయ సభ

సారంగాపూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:

నిర్మల్ జిల్లాలో మొదటి, రెండవ, మూడవ విడుతలలో బిజెపి బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా, ఉపసర్పంచులుగా ఎన్నికైన వారికి నిర్మల్ పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రారావు రావడం జరుగుతుందన్నారు. జిల్లాకు మొదటిసారిగా మన రాష్ట్ర అధ్యక్షుడు రావడం జరుగుతుందని, భారీగా బైక్ ర్యాలీ నిర్వహించి స్వాగతం పలకాలని జిల్లా పదాతి అధికారులు, సీనియర్ నాయకులు అందరూ ఉదయం 9 గంటలకు కార్యాలయానికి రావాలని కోరారు. అనంతరం ఎన్నికైన సర్పంచులకు, ఉపసర్పంచులకు శాలువాతో సన్మానం చేసి సత్కారం చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమనికి ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షుడు, బిజెపి ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు రావడం జరుగుతుంది అని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్మల్ నియోజకవర్గ బిజెపి కార్యకర్తలకు, నాయకులకు తెలిపారు.

# రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి

## దుమ్ము ధూళితో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు



**బెల్లంపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

బెల్లంపల్లి ఎంసిపిఐయూ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో కాంటానుండి మొదలుకొని ఏరియా ఆసుపత్రి వరకు కొనసాగిస్తున్న రోడ్ల పనులను వెంటనే పూర్తి చేయాలని రోడ్ల పనులు పూర్తికాక బస్సులు బైపాస్ నుండి వెళ్లడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అదేవిధంగా బెల్లంపల్లి కంట నుండి ఏరియా ఆసుపత్రి వరకు దుమ్ము దులితో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ప్రజలు పడుతున్న అవస్థలను దృష్టిలో పెట్టుకొని వెంటనే మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని రోడ్డు పనులు వేగవంతంగా అయ్యేటట్లు చూడగలరని ఎంసిపిఐయు పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్ పార్టీ మండల కార్యదర్శి ఆరెపల్లి సతీష్, చింటూ, ఆకాష్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులు ఈకేవైసీ పూర్తి చేయడం తప్పనిసరి

**- 100 శాతం నమోదు ప్రక్రియను పూర్తి చేయాలి**

**- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య**



**నస్పూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

జాతీయ ఆహార భద్రతా చట్టం కింద జిల్లాలోని రేషన్ కార్డు లబ్దిదారులందరూ ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయడం తప్పనిసరి అని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రేషన్ సరఫరాలో పారదర్శకతను నిర్ధారించడానికి, నకిలీ కార్డుల నిరోధానికి మరియు సబ్సిడీ కేటాయింపులను సజావుగా సులభతరం చేయడానికి ఈ ప్రక్రియ ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో ఇంకా చాలా మంది లబ్దిదారులు ఈకేవైసీ పూర్తి చేయలేదని గమనించామని, 100 శాతం లక్ష్యాన్ని సాధించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అదనపు కలెక్టర్ కోరారు. రేషన్ కార్డులో పేరున్న కుటుంబ సభ్యులందరూ స్వయంగా తమకు కేటాయించిన రేషన్ షాపునకు వెళ్లాల్సి ఉంటుంది. అక్కడ ఉన్న ఈ పీఓఎస్ యంత్రం ద్వారా తమ వేలి ముద్రలను (బయోమెట్రిక్) వేసి ఈ కేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు.

## ఎన్నికల ఖర్చుల లెక్కలు సమర్పించాలి

**- ఎంపీడీవో ఆల్బర్ట్**

**పెంచికల్ పేట్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:**

మండలంలో ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చుల వివరాలు, సంబంధిత బిల్లులతో సహా నిర్దేశిత తేదీల్లో సమర్పించాలని గురువారం ఎంపీడీవో ఆల్బర్ట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు దరగోపల్లి, చెడ్వాయి, పోతేపల్లి, బొంబాయిగూడ, ఎల్కపల్లి, పెంచికల్ పేట్ గ్రామపంచాయతీలలో పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థులు వార్డ్ మెంబర్ అభ్యర్థులు శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎల్కపల్లి లోని రైతు వేదికలో సంబంధిత అధికారులకు తమ ఖర్చుల వివరాలను సమర్పించాలని తెలిపారు. అదేవిధంగా కొండపల్లి, లోడ్పల్లి, ఎల్లూరు, అగర్ గూడ, కమ్మర్గాం, మురళీగూడ గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చుల వివరాలు బిల్లులతో సహా శనివారం ఉదయం 11 గంటలకు ఎల్కపల్లి లోని రైతుల వేదికలో సమర్పించాలని కోరారు. గడువు లోపు వివరాలు సమర్పించని పక్షంలో చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని అన్నారు.

## మండలంలో గెలుపొందిన నూతన సర్పంచ్‌లు వీరే..

**బజార్‌హత్నూర్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో మూడవ విడత ఎన్నికలు బుధవారం రాత్రి వరకు సజావుగా సాగింది. మండలంలోని 31 గ్రామ పంచాయతీలకు 5 పంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగతా 26 పంచాయితీలకు బుధవారం ఎన్నికలు నిర్వహించారు. మండలంలోని సర్పంచులు బజార్‌హత్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా పరచ సాయన్న, కొల్హారి మెండ్కే సాయినాథ్, గిర్నూర్ పూసాల ప్రియాంక, భూతాయి బి గారులే పూజ, చందునాయక్‌తాండ షేక్ రజాక్, గిరిజాయి అరవింద్, మాన్యాపూర్ చౌహాన్ అనిల్, దేగాం దుర్వ దేవ్‌బాయ్, దిగ్నూర్ మురళి, బోస్రా సుభాష్, గంగాపూర్ సుభాష్, ధరంపురి అర్క యాదవ్, రాంపూర్ గంగామణి, జాతర్ల మేస్రం మాధవ్, అందుగూడ పెందూర్ సంగీత, గోకొండ రాథోడ్ ప్రవీణ్, మూర్గుండి తొడసం నాందేవ్, గులాబ్ తండా రాథోడ్ లక్ష్మీబాయి, బుర్కాపల్లి పెందూర్ మహేందర్, ఎసాపూర్ మడావి కైలాస్, పిప్పిరి కృష్ణ కాంత్, వర్తమన్నూర్ సీడం ప్రభాకర్, కాండ్లి అనిత, టెంబి సోము రాము, మంజ్రాం తండా వనిత, అనంతపూర్ సీడం మీరాబాయిలు గెలుపొందారు. గెలుపొందిన వారికి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, మద్దతుదారులు అభినందనలు తెలిపారు.

## పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన జిల్లా ఎన్నికల అధికారికి కృతజ్ఞతలు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:**

రెండో సాధారణ పంచాయతీ ఎన్నికలు2025 జిల్లాలో ప్రశాంతంగా జరగడంలో బాధ్యత వహించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్రీనివాస్, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాలను జిల్లా అదనపు ఎన్నికల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, కార్యాలయ సిబ్బంది శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3 విడతలుగా జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడంలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారులు ఉమర్ హుస్సేన్, హరి ప్రసాద్, పంచాయితీ శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



జిల్లా కలెక్టరేట్ శాలువాతో సన్మానించిన అధికారులు

## గెలుపొందిన సర్పంచులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త :**

రెండో విడత ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు ఆయన గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కుమురం భీం జిల్లా భాజపా ప్రధానకార్యదర్శి అరిగెల మల్లికార్జున్ సూచించారు. గురువారం పట్టణంలోని తన నివాసంలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచులు గెలుపొందటంతో వారికి పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలనపై ప్రజలకు నమ్మకం కలిగేలా ప్రతీ ఒక్కరు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన బూరుగూడ సర్పంచ్ మేకర్తి సంగీత లక్ష్ముుుు మ్రణ్, చిర్రకుంట సర్పంచ్ పార్వతి, కోసార సర్పంచ్ గీతాంజలి, మానిక్ గూడ సర్పంచ్ రాము, మోతుగూడ సర్పంచ్ బట్టుపల్లి గోపాల్, వార్డు సభ్యులు, భాజపా జిల్లా యూత్ అధ్యక్షులు గాజుల రాజేంద్రప్రసాద్, నాయకులు మేకర్తి ప్రశాంత్, సురేష్, కరణ్ తదితరులు పాల్గొన్నారు.



గెలుపొందిన సర్పంచులను సన్మానిస్తున్న భాజపా జిల్లా ప్రధానకార్యదర్శి అరిగెల మల్లికార్జున్



## మహిళకు కుట్టు మిషన్లు అందజేత

**జన్నారం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

ఆర్థిక సమస్యలతో సతమత మయ్యే నిరుపేద కుటుంబాలకు ఏ పని చేయాలన్నా, ఏ వస్తువు కొనుక్కుందామన్న చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. ఈ నిరుపేద మహిళకు కుట్టు మిషన్ పని నేర్చుకుని కుటుంబానికి ఆసరాగా అవుదామని అనుకున్న కుట్టు మిషన్ కొనడానికి వీలుకాకపోవడంతో చాలా నిరాశతో ఉంది. అలాంటి సమయంలో మేమున్నామంటూ శ్రీ సత్యసాయి సేవా సమితి లక్సెట్టిపేట వారు విషయం తెలుసుకుని జన్నారం మండలం లోని గిరిజన గ్రామం మల్యాల గ్రామానికి చెందిన ఆ నిరుపేద మహిళ దీన లావణ్య కు జీవనోపాధి కోసం 3600 రూపాయల విలువ గల కుట్టు మిషన్ను అందచేశారు. అంతేకాకుండా గిరిజన గ్రామం మల్యాల లోని గిరిజన ఆశ్రమ పాఠశాల, అలాగే అంగన్వాడీ పాఠశాల లోని ఇరవై మంది విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్, నోట్ బుక్కులు అందచేసారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాజం మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా భావించే భగవాన్ శ్రీ పుట్టపర్తి సత్యసాయిబాబా ఆశయాలకు అనుగుణంగా చక్కటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సత్యసాయి సేవా సమితి లక్సెట్టిపెట వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు రాథోడ్ రామ్ సింగ్, గుర్రాల శ్రీనివాస్, కాంప్లెక్స్ ఎస్సీ ఆర్పి ఆకుల రఘునాథం, ఉపాధ్యాయులు సతీష్, విద్యార్థుల తల్లితండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## గెలిచిన సర్పంచ్‌లను సన్మానించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

బెల్లంపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో గెలిచిన సర్పంచ్‌లను బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గెలిచిన సర్పంచ్‌లు అందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాలను అభివృద్ధి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కర్నూరి రాంచందర్, టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిని సందర్శించిన సీఎంఓ కిరణ్ రాజ్

**రామకృష్ణాపూర్, ప్రభాతవార్త**



గురువారం రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిని సీఎంఓ కిరణ్ రాజ్ సందర్శించారు. వివిధ వార్డులలో పర్యటించి పేషెంట్లతో మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి స్టోర్, మెడిసిన్స్ నిల్వలు తదితర అంశాలను పరిశీలించారు. ఈ తనిఖీ సమయంలో డాక్టర్లతో మాట్లాడి పేషెంట్లకు అందిస్తున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. పేషెంట్లకు అందుతున్న సేవల పట్ల, ఆసుపత్రి నిర్వహణ పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, వార్డ్ అసిస్టెంట్లు డిప్యూటీ సూపరింటెండెంట్ (అడ్మిన్) మధు కుమార్‌ను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఆసుపత్రుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు.